GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 88 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 03-12-2024 | పేజీలు : 3

## ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం

- 213 అంబులెన్స్ ప్రారంభించిన రేవంత్

**టీ మీడియా, డిసెంబర్ 2 ,హైదరాబాద్ :**
ఆరోగ్య ఉత్సవాలకు నేడు శ్రీకారం చుట్టారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దీనిలో భాగంగా ఎన్టీఆర్ మార్గ్ లోని హెచ్ ఎండీఏ గ్రౌండ్స్ నుండి 213 అంబులెన్సు లను ప్రారంభించారు రేవంత్. 108 కోసం 136 అంబులెన్స్ లు, 102 కోసం 77 అంబులెన్స్ లకు జెండా ఊపారు . ఈ కార్యక్రమం లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజ నరసింహ, హైద్రాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 16 నర్సింగ్ కళాశాలలను కూడా వర్చువల్ గా ప్రారంభించారు రేవంత్. దీంతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సంఖ్య 37 కి చేరింది. అలాగే 28 పారామెడికల్ కాలేజీలను వర్చువల్ గా ప్రారంభించిన రేవంత్ ఇదే సమయంలో 32 మైత్రి ట్రాంజెండర్ క్లినిక్స్ లను కూడా ప్రారంభించారు. అలాగే 422 మంది అసిస్టెంట్ సివిల్ సర్జన్ లకు నియామక పత్రాలు అందజేసారు .



# రైతుల పాదయాత్ర అడ్డగింత

## భారీ పోలీసుల మోహరింపు





**టీ మీడియా, డిసెంబర్ 2 ,న్యూఢిల్లీ :**
తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అన్నదాతలు కదంతొక్కిన వేళ ఢిల్లీలో ఉద్రిక్తత నెలకొంది. ఢిల్లీకి పాదయాత్ర చేపట్టిన వేలాదిమంది రైతులు పార్లమెంటును ముట్టడించడానికి సన్నద్ధమయ్యారు. ప్రస్తుతం రైతులంతా నోయిడాకు చేరుకున్నారు. ఈక్రమంలో రైతులను అడ్డుకోవడానికి పోలీసుల బలగాలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదిలా ఉండగా రైతులతో నిరంతరం చర్చలు జరుగుతున్నాయని నోయిడా పోలీస్ అదనపు కమిషనర్ లా అండ్ ఆర్డర్ శివ హరి మీనా చెప్పారు.

### విఫలమైన చర్చలు...

వాస్తవానికి మహామాయ ఫ్లవర్ మీదుగా ఢిల్లీకి వెళ్లి పార్లమెంటును చుట్టుముడతామని పలు రైతు సంఘాలు చెబుతున్నాయి. తమ డిమాండ్లను అంగీకరించడం లేదని చాలా కాలంగా పలు అధికారుల వద్ద చర్చలు జరుపుతున్నామని, అయినప్పటికీ ఫలితం లేదని రైతన్నలు వాపోయారు. ఆదివారం కూడా కొన్ని గంటలపాటు జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో ఢిల్లీకి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. పరిహారం పెంచడంతోపాటు అధీకృత భూమిలో 10 శాతం అభివృద్ధి చేసిన భూమిని ఇవ్వడం అనే అంశాలను రైతులు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అన్నదాతల పార్లమెంటు ముట్టడి నేపథ్యంలో ఢిల్లీలో ఉద్రిక్తత నెలకొంది.

### ఢిల్లీకి వెళ్లే అన్ని రహదారులు మూసివేత

రైతులను అడ్డుకోవడానికి పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అక్కడ 5000 మంది సైనికులను మోహరించారు. రైతుల పాదయాత్రతో నోయిడాలో చాలా చోట్ల జామ్ ఏర్పడింది. పోలీసులు ఎక్కడికక్కడ నిఘా కొనసాగిస్తున్నారు. పలు మార్గాలను దారి మళ్లించారు. ఢిల్లీకి వెళ్లే అన్ని రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. చిల్లా సరిహద్దులో వాహనాల చక్రాలు ఆగిపోతున్నాయి. అదే సమయంలో ఢిల్లీకి పాదయాత్ర చేయడంపై రైతులు పట్టుదలతో ఉన్నారు. ఢిల్లీ-నోయిడా, చిల్లా సరిహద్దుల్లో రైతులను నిలువరించేందుకు పోలీసులను సిద్ధంగా ఉంచారు. ఉదయం నుంచి ఇక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

**5 వేల సైనికులను మోహరించాం :** నోయిడా పోలీసు అదనపు కమిషనర్ లా అండ్ ఆర్డర్ శివ హరి మీనా ఈ సందర్భంగా నోయిడా పోలీస్ అదనపు కమిషనర్ లా అండ్ ఆర్డర్ శివ హరి మీనా మాట్లాడుతూ భద్రతా కారణాల దృష్ట్యా 5 వేల మంది సైనికులను మోహరించామన్నారు. వెయ్యి మంది పీఏసీ సిబ్బందితోపాటు నీటి ఫిరంగులు, వజ్ర వాహనాలు, టియర్ గ్యాస్, పరిస్థితిని అదుపులో ఉంచేందుకు అవసరమైన పరికరాలు అక్కడికి చేర్చామని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా ఉండేందుకు ఆదివారమే మళ్లింపు మార్గాలు, ప్రత్యామ్నాయ మార్గాలతో పాటు సలహాలు జారీ చేశామని మీనా చెప్పారు.

## గృహజ్యోతితో పేదల ఇళ్లలో వెలుగులు

### సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన

### ఎక్స్‌లో ట్విట్ చేసిన రేవంత్



**టి మీడియా, డిసెంబర్ 2,హైదరాబాద్ :**
పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం సత్ఫలితాలను ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం వివరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ట్వీట్ చేశారుకాగా, పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్నది. . ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది.

# 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి..

## ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు



**టీ మీడియా, డిసెంబర్ 2 ,ఢిల్లీ:**
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు 'అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడించాయి.కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడింది.2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. అలాగే కేస్ స్టడీ కొన్ని ప్రాజెక్ట్‌లను హైలైట్ చేస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభతరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. "ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్‌ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది' అని అధ్యయనం తెలిపింది.2019లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మాత్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయిబీ నవంబర్ 2024 నాటికి, 79 శాతం మంది ఉన్నారు' అని ఈ అధ్యయనాల్లో తేలింది.




## సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం తయారీ

### ఆ రూపం వెనుక సిక్రేట్ ఇదేనా..?

**టీ మీడియా, డిసెంబర్ 2 ,హైదరాబాద్ :**
తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లలలో రేడి అవుతోంది. దీన్ని అత్యంత గోప్యంగా డిజైన్ చేపిస్తోంది..పెద్ద అంబర్ పేట గండి చేరువు దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు.. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రేడి అవుతున్నారు.. దీనిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు సీఎం ఈ ఏడాది ఫిబ్రవరి 4న కేబిటనేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం చేసిన ప్రకటన. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

### తెలంగాణ పల్లే తనం ఉట్టిపడేలా విగ్రహం

ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్తగా రూపొందిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంపై స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది సర్కార్.. దీని కోసం స్వయంగా శిల్పులతో రేవంత్ సమావేశాలు నిర్వహించారు. దాని తర్వాత డిజైన్ ను ఫైనల్ చేశారు.. సగటు తెలంగాణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి ఉండనున్నట్లుగా విగ్రహనికి సంబంధించి అన్ని భాధ్యతలు చూస్తున్న ఓ మంత్రి టివి9 తెలుగు తో వివరాలు వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమ జీవనం, పోరాటం, ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపోందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండు మూడు సార్లు ఏవరికీ చేప్పకుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు.ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు.. ఇప్పుడు పెట్టబోయే విగ్రహం కోసం సాదరణ సందర్శకుల కోసం ప్రత్యేక గేటును కూడ ఏర్పాటు చేయనున్నారు. అయితే.. ప్రస్తుతం సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుంది.. డిసెంబర్ 9వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి..డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది.



## యువతితో కలిసి రిసార్ట్స్‌కు ఎస్ఐ

### సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని



**టి మీడియా, డిసెంబర్ 2,ములుగు బ్యూరో:**
సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఓ ఎస్ఐ ప్రాణాలు విడిచిన విషాద ఘటన ములుగు జిల్లాలో చోటుచేసుకుంది. వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్ ముళ్లకట్ట వద్ద గోదావరి బ్రిడ్జి సమీపంలోని ఫెరిదో రిసార్ట్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఘటన సోమవారం జరిగింది. ఆదివారం ఎస్ఐ స్టేషన్ నుంచి వెళ్లి ఆ తర్వాత రాలేదు.. ఈ క్రమంలో ఎస్ఐ ఓ యువతితో కలిసి రిసార్ట్ కు వెళ్లారు.. ఆ తర్వాత ఉదయాన్నే ఈ ఘటన జరిగింది. ఆదివారం బందోబస్తు అనంతరం.. ఎస్సై హరీష్ రాత్రి 9 గంటల సమయంలో యువతితో కలిసి రిసార్ట్స్ కు వెళ్లారు. ఆత్మహత్య చేసుకున్న సమయంలో ఆ యువతి ఎస్సైతో పాటే ఆ గదిలో ఉంది.. ఎస్ఐ గన్ తో కాల్చుకున్న తర్వాత.. ఆ యువతి పోలీసులకు సమాచారం ఇచ్చింది.. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు.. ఇంతకీ ఆ యువతి ఎవరు..? అసలు ఏం జరిగిందనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.హరీష్ చనిపోయాక ఆయన మృతదేహం మీద పడి ఏడుస్తూ కనిపించింది. ఎస్ఐ ఆత్మహత్యకు పెళ్లి వ్యవహారమే కారణమని అనుమానిస్తున్నారు. ఇంట్లో వేరే పెళ్లి సంబంధం చూస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నట్టు భావిస్తున్నారు పోలీసులు. ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు.ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామం.. హరీష్ మృతి సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారం రోజుల క్రితం వాజేడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు ఆదివాసీలను మావోయిస్టులు హతమార్చారు. ఆ ప్రాంత పరిధిలోని పోలీస్ స్టేషన్ లో %హా×%గా పని చేస్తున్న హరీష్ ఇప్పుడు సూసైడ్ చేసుకోవడం సంచలనంగా మారింది.

### పెళ్లి సంబంధాలు చూస్తుండటంతో..

వాజేడు ఎస్సై సూసైడ్ వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.. ఆయన యువతిని ప్రేమిస్తున్నట్లు తెలుస్తుంది. ఇంట్లో వేరే పెళ్లి సంబంధం చూస్తుండడంతో మనస్థాపానికి గురైన ఎస్సై.. ఈ క్రమంలోనే ఆ యువతితో కలిసి రిసార్ట్స్ కు వెళ్లారు.. పెళ్లి వ్యవహారంతోనే మనస్థాపానికి గురై గన్ తో కాల్చుకొని చనిపోయినట్లు తెలుస్తోంది.

# పరువు హత్య...

## కానిస్టేబుల్‌ను నరికి చంపిన తమ్ముడు






**టి మీడియా, డిసెంబర్ 2,ఇబ్రహీంపట్నం**
తమ్ముడి కుల కావరానికి లేడీ కానిస్టేబుల్ బలైపోయింది. కులాంతర వివాహం చేసుకుందని సొంత అక్కనే చంపేశాడు తమ్ముడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన ఈ పరువు హత్య తెలంగాణ కలకలం రేపుతోంది.. కులాంతర ప్రేమ వివాహం చేసుకుందని కానిస్టేబుల్ నాగమణిని తమ్ముడు పరమేష్ నరికి చంపాడు. ఈ దారుణ ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నాగమణి.. సోమవారం ఉదయాన్నే స్వగ్రామం రాయపోలు నుంచి హయత్‌నగర్ బయల్దేరింది.. ఈ క్రమంలో నాగమణి కోసం దారికాచిన తమ్ముడు పరమేష్.. ముందుగా కారుతో ఢీకొట్టి.. కత్తితో నరికి దారుణంగా చంపాడు.పరమేష్ దాడిలో తీవ్రంగా గాయపడిన నాగమణి.. అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది.. కాగా, నాగమణి నెలరోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకుంది.. కులాంతర వివాహాన్ని జీర్ణించుకోలేని తమ్ముడు పరమేష్.. కిరాతకుడిగా మారి సొంత అక్కనే చంపడం స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు..

### రెండో ప్రేమ వివాహం..

2020 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ నాగమణి, శ్రీకాంత్ ప్రేమించుకున్నారు. ఇద్దరూ రాయపోల్ ప్రాంతానికి చెందిన వారే.. శ్రీకాంత్ నాగమణి నవంబర్ ఒకటో తేదీన యాదగిరిగుట్టలో ప్రేమ వివాహం చేసుకున్నారు.. వివాహం అనంతరం హయత్ నగర్ లో నాగమణి శ్రీకాంత్ నివాసం ఉంటున్నా... సెలవు కావడంతో సొంత గ్రామానికి వెళ్ళిన నాగమణి .. ఉదయాన్నే స్కూటీపై పోలీస్ స్టేషన్ కు బయలుదేరింది.. ఈ క్రమంలో నాగమణిని వెంబడించిన తమ్ముడు పరమేశ్ మొదట కార్ తో ఢీ కొట్టి అనంతరం కొడవలితో మెడ నరికి చంపాడు..హత్య చేసిన పరమేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.. తన అక్క కానిస్టేబుల్ నాగమణిని హత్య చేసిన తర్వాత పోలీసుల వద్దకు వెళ్లి పరమేష్ లొంగిపోయాడు..అయితే.. నాగమణి శ్రీకాంత్ ను రెండవ ప్రేమ వివాహం చేసుకుంది. మొదటి భర్తతో విడిపోయింది. నాగమణికి సోదరుడు పరమేష్ ఒక్కడే.. తల్లితండ్రులు లేరు.. హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## కూరగాయాల వ్యాపారులపైకి దూసుకెళ్ళిన లారీ

### - నలుగురు దుర్మరణం


టీ మీడియా, డిసెంబర్ 2 ,రంగారెడ్డి: జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ స్టేజ్ వద్ద నేడు ఘోర రోడ్డు ప్రమాదం చోట చేసుకుంది అదుపు తప్పిన లారీ ఇక్కడ కూరగాయల అమ్మేవాళ్లపైకి దూసుకెళ్లింది. ప్రాథమిక సమాచారం ప్రకారం నలుగురు మృతి చెందారు.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. అలాగే ఈ ప్రమాదంలో మరో 15 మంది వరకు గాయపడ్డారు.. గాయపడిన వారిని చికిత్స కోసం తరలించారు..హైదరాబాద్ - బీజాపుర్ రహదారి పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారి పైకి లారీ దూసుకెళ్లడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దూసుకొస్తున్న లారీని చూసి అక్కడి జనమంతా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ చెట్టును ఢీకొట్టి ఆగింది. లారీ డ్రైవర్ మాత్రం క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో అతడిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. హైదరాబాద్ లో అన్లోడ్ చేసి తిరిగి వికారాబాద్ వెళ్తున్న క్రమంలో లారీ అదుపుతప్పడంతో ఈ ఘటనకు చోటుచేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

### రేవంత్ దిగ్భ్రాంతి..

చిరు వ్యాపారులపైకి లారీ దూసుకెళ్లిన ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని అధికారులను ఆదేశించారు

# మృతుడి కుటుంబానికి న్యాయం జరగాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి వినతి



**టీ మీడియా, నవంబర్ 2, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొన్నూరు గ్రామం చెందిన తప్పెట శ్రీనివాసులు రెండవ కుమారుడు ప్రవీణ్ అనే విద్యార్థి మదనాపురం గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న క్రమంలో అనుమానాస్పదంగా మృతి చెందాడని మేము భావిస్తున్నము. ఆ మృతిపై సరైన విధంగా దర్యాప్తు చేసి మృతికి కారకులైన ప్రతి ఒక్కరిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు ఈ విషయంపై వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలోమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీ పక్షాన పలు రకాల డిమాండ్లతో వినతి పత్రం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి ఇవ్వడం జరిగింది.ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ అన్ని విధాలుగా ఎమ్మార్పీఎస్ ఇచ్చిన వినతి పత్రం డిమాండ్ కు కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఆ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువు తున్న ప్రవీణ్ అనే విద్యార్థి ఉదయం 9:30 గంటలకు అనుమానాస్పందంగా విద్యార్థి చనిపోయాడని పాఠశాల సిబ్బంది విద్యార్థి ఉరిపోసుకుని చనిపోయాడని నిర్ధారించారు.కానీ అట్టి విషయం విద్యార్థి పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలియజేస్తున్నాము.విద్యార్థి మృతి పై విచారణ జరిపించి ఈ మృతికి కారకులైన అధికారులను, బాధ్యులను తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని అన్ని రకాలుగా బాధ్యతగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆ సంబంధించిన శాఖ అధికారులు పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ముచెన్న కేశవులు మాదిగఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు,గంధం గట్టయ్య ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయ కర్త ,జె ఎం మిస్సేక్ ,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు అజ్జపాగ మాసన్న,ఎమ్మార్పీఎస్ మదనాపురం మండలం ఇంచార్జ్ దండు శ్రీనివాసులు , ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు మొగిలన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు , సభ్యులు బంధువులు తది తరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పడిపూజ మహోత్సవం

**టీ మీడియా,డిసెంబర్ 2,గోదావరిఖని :**



ఎన్టిపిసి పిటిఎస్, వైకుంఠపురం, హరిహర దేవాలయం ప్రాంగణంలోని శ్రీఅయ్యప్ప స్వామి వారి దేవాలయంలో అంగరంగ వైభవంగా,అత్యంత భక్తి శ్రద్ధలతో ఐసిహెచ్ కార్తికేయన్ వారి బృందం చే నిర్వహించిన పడి పూజలను ఆలయ పూజారి బ్రహ్మశ్రీ రాంపల్లి వామనశర్మ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా జరిగాయి.అని అఖిలభారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ (ఏబిఏపి) సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమాని ముఖ్య అతిధిగా ఎన్టిపిసి ఆర్.ఈ డి.కేదార్ రంజన్ పాండు,అన్ని విభాగాల జి ఎం లు, హెచ్ ఆర్ ఏ జి ఎం బిజయ్ కుమార్ సిగ్దార్ తో పాటు ఏజిఎం లు,డిజిఎం లు,అధికారులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అన్నారు.ఉదయం గణపతి హొమం,అయ్యప్ప స్వామికి, అన్ని ఉత్సవ విగ్రహాలకు అభిశేఖం చేసినట్లు తెలిపారు. సాయంత్రం దేవాలయ ప్రాంగనం దీపారదన, కళశపూజ , భక్తి పారావస్యంతో భజన, అయ్యప్ప శరణుగోషతో వైకుంఠపురం ప్రాంగణం మారుమోగింది అని పి టి ఎస్ అయ్యప్ప దేవాలయమునకు పూర్వ వైభవం వచ్చింది అని పలువురు గురుస్వాములు హర్షం వ్యక్తం చేస్తు ఆలయ ఇంచార్జి పొలినేని సంపత్ రావు ని అభినందించారు అని అన్నారు.అనంతరం పడిపూజ, అల్పాహారం, ప్రసాద వితరణ జరిగింది అని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యుడు పోలినేని సంపత్ రావు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో కార్పొరేటర్ కొలిపాక సుజాత మల్లయ్య, హరి హర దేవాలయ కమిటీ చైర్మన్ చెంద్రశేఖర్, సభ్యులు వి.గిరి కుమార్, టి వి ఆర్ చంద్ర, ప్రభాకర్ గురు స్వామి, రాములు గౌడ్ గురు స్వామి, శేషు కుమార్ గురు స్వామి, బజన బృందం సాగి కిషన్ రావు, కేరళ హరి, కృష్ణ,పర్స రామస్వామి గురుస్వామి,అయ్యప్ప కన్నె స్వాములు,గురు స్వాములు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువ ఐపిఎస్ అధికారి దుర్మరణం

- జాయినింగ్‌కు వెళుతుండగా రోడ్డు ప్రమాదం

**టి మీడియా, డిసెంబర్ 2,బెంగళూరు :**



ఎంతో ఇష్టంతో, కష్టపడి సాధించిన కొలువులో చేరేందుకు వెళుతున్న ఓ యువ ఐపీఎస్ ఆఫీసర్ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. శిక్షణ పూర్తి చేసుకుని తొలి పోస్టింగ్ అందుకోవాల్సిన సమయంలో విగతజీవిగా మార్చురీకి చేరాడు. కర్ణాటకలోని మైసూరు పోలీస్ అకాడమీ నుంచి హసన్ కు వెళుతుండగా కారు ప్రమాదానికి గురి కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఐపీఎస్ ఆఫీసర్ హర్షవర్ధన్ కన్నుమూశాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ కు చెందిన హర్షవర్ధన్ (26) సివిల్స్ లో మంచి ర్యాంక్ సాధించి ఐపీఎస్ ఎంచుకున్నారు. కర్ణాటక కేడర్ లో ఐపీఎస్ కు ఎన్నికైన హర్షవర్ధన్ మైసూరులోని పోలీస్ అకాడమీలో ఇటీవలే శిక్షణ పూర్తిచేసుకున్నాడు. తొలి పోస్టింగ్ హసన్ జిల్లాలో ఇవ్వడంతో ఆదివారం రాత్రి మైసూరు నుంచి హసన్ కు బయలుదేరాడు. సోమవారం తెల్లవారుజామున ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. టైర్పేలిపోవడంతో వేగంగా ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పింది. రోడ్డు పక్కనే ఉన్న ఓ ఇంటిని, ఆ పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జుగా మారింది.దీంతో హర్షవర్ధన్ కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస వదిలాడు. కారు డ్రైవర్ మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదంపై సీఎం సిద్దరామయ్య స్పందిస్తూ.. ఏళ్ల తరబడి శ్రమించి, తీరా ఆ శ్రమకు ఫలితం అందుకోవాల్సిన సమయంలో హర్షవర్ధన్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ట్వీట్ చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొంటూ హర్షవర్ధన్ కుటుంబానికి సంతాపం తెలిపారు.

## లంబాడి లిపికి ప్రాచుర్యం కల్పించాలి

**టీ మీడియా, డిసెంబర్ 2,కారేపల్లి :**



లంబాడి బాష లిపిని ప్రాచుర్యంలోకి తేవాలని కోరుతూ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్ ఆధ్వర్యంలో గిరిజన జాతీయ కమీషన్ సభ్యులు నిరూపంచక్మకు వినతిపత్రం అందజేశారు. డిల్లీలో జాతీయ కమీషన్‌ను కలిసిన గిరిజన సంఘం నేతలు లంబాడి లిపి స్క్రిప్ట్‌ని మెమోరాండం రూపంలో బహుకరించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్ మాట్లాడుతూ లంబాడి బాష లిపి ప్రాచుర్యంలోకి తీసుకవస్తే విద్య, ఉద్యోగాలలో ప్రావీణ్యత పెరుగుతుందని అన్నారు. దేశంలో లంబాడ భాష మాట్లాడేవారు 10 కోట్ల మంది ఉన్నారన్నారు. లంబాడి సంస్కృతి, భాష కలుషితం అవుతూ కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. లంబాడి గిరిజనులు తమ భాష, సంస్కృతిలోనే చావు, పుట్టుక, పెళ్లిలు, పండుగలు జరుపుకుంటారన్నారు. ఎంతో ప్రసిద్ధిగల లంబాడి బాష లిపిని కనుగోని ప్రాచుర్యంలోకి తేవాలని కోరారు. దీనిపై స్పందించిన కమీషన్ సభ్యులు లంబాడ లిపి రావాలని దానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బి.వెంకన్న, ఎం.కిషన్ అజ్మీర శోభన్, వైష్ణవి, బి.శోభన్ దారావత్ వినోద్ పాల్గొన్నారు.

## అక్రమాలు అవినీతి ఆక్రమణలు అరికట్టాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక

**టీ మీడియా, డిసెంబర్ 2, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడానికి వెళితే రెవెన్యూ కలెక్టర్ ఉన్నారు. వారికి ఫిర్యాదు చేసిన తరువాత సతీష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలకు వ్యతిరేకంగా పని చేస్తున్న మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులనీ. కలెక్టర్ పర్యటించి ఆదేశించిన వాటికి వ్యతిరేకంగా షాపింగ్ మాల్స్ ముందు పార్కింగ్ కు బదులుగా కూరగాయలు, ఐస్ క్రీమ్ షాపులు, ఫ్లెక్సీలతో రోడ్డులను ఆక్రమించుకొని అవినీతికి పాల్పడుతున్న షాపింగ్ మాల్లు ప్రజల వినతి మేరకు కలెక్టర్ స్వయంగా పర్యటించి షాపింగ్ మాల ముందు పార్కింగ్ లకు అనుమతి లేదని చెప్పినా కూడా వారితో కుమ్మక్కైన అధికారులు చూసి చూడనట్టుగా ఉంటున్నారు. రోడ్ల పైనే డబ్బాలు వేసుకున్న వారితో డబ్బులు తీసుకుంటారనే అపవాదులు ఉన్నాయి. వారికి ఫిర్యాదు చేసినా చెవి దులుపుకొని పోతున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. ఎవరైనా డబ్బులు ఇచ్చి ఫిర్యాదు చేస్తే మాత్రం అక్కడ అవసరం లేకున్నా అందరూ వెళ్లి కూలగోడుతున్నారు. దీని వెనక ఏం మంత్రం ఉందో అధికారులే చెప్పాలి. కనుక వెంటనే ఆక్రమణలు తొలగించి మున్సిపల్ అధికారులు నీతివంతంగా ఉండాలని లేకుంటే ఐక్యవేదిక మీ వెంటే పడుతుందని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ , వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, శరత్ చంద్ర, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## కురుమూర్తి స్వామి వారి హుండీ ఆదాయం

- 3,31,111 లక్షల రూపాయలు

**టీ మీడియా, డిసెంబర్ 2 ,చిన్న చింతకుంట :**

శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమై ఇప్పటికీ 30 రోజులవుతుంది. స్వామి వారి హుండీ 3 విడత లెక్కించగా వచ్చిన ఆదాయం రూ 31,35,111 రూపాయలు వచ్చిందని ఇఓ మదేనేశ్వర్ రెడ్డి మరియు ధర్మకర్తల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపినారు. ఏవండీ లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు భారతమ్మ,గానిరాము,వి గోపాల్, వెంకటేశ్వర్లు, కమలాకర్,శ్రీధర్ రెడ్డి చక్రవర్దన్ రెడ్డి, శేఖర్ రాములు, కురుమూర్తి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఆలయ అర్చకులు సిబ్బంది సేవ సమితి వాళ్లు భక్తులు పాల్గొన్నారు.



## పూజలో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతి నిరంజన్ రెడ్డి


**టీ మీడియా, డిసెంబర్ 2, వనపర్తి బ్యూరో :**

ఘనపూర్ మండల కేంద్రంలో 18సార్లు మాల ధరించి నారికేళ గురుస్వామిగా శబరిమల వెళుతున్న చిన్న ఆంజనేయులు గౌడ్ గురుస్వామి వారి స్వగృహంలో పడిపూజ కార్యక్రమం గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యములో ఘంగా నిర్వహించారు.ఇట్టి పూజలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి సతీమణి వాసంతి కూతురు డాక్టర్. ప్రత్యూష పాల్గొన్నారు.స్వామీ వారి అభిషేక సేవలో నిరంజన్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామి వారిని అభిషేకించారు.గోపాలకృష్ణ గురుస్వామి నిరంజన్రడ్డి దంపతులకు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గురుస్వామి ఆంజనేయులు గౌడ్ ని నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి, 1వార్డ్ కౌన్సిలర్ కాగితాల. లక్ష్మీ నారాయణ తన స్వగృహంలో అయ్యప్ప స్వామీ పటం పూజ నిర్వహించి స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఇట్టి పూజలో పాల్గొన్న మాజీ మంత్రికి ముత్తుకృష్ణ గురుస్వామి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డిని లక్ష్మినారాయణ శాలువాతో సత్కరించారు.ఈ పూజలో వాకిటి.శ్రీధర్, బీచుపల్లి యాదవ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్. తిరుమల్ , కాగితాల.గిరి గురుస్వాములు

## బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 2 ,మక్తల్ :**



మక్తల్ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 15 తారీఖున జరగబోయే శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారి బ్రహ్మోత్సవం ఏర్పాట్లను గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి , కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ రెడ్డి , మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి , మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ , మున్సిపల్ చైర్మన్ మరియు పలు విభాగాల ఉన్నత అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతర పోస్టర్ విడుదల చేశారు.

## పునరావాస గ్రామాలకు అన్యాయం

**టీ మీడియా, డిసెంబర్ 2, మక్తల్:**



మక్తల్ మండల లోని బీమా ఫేస్ 1 పునరావాస గ్రామాలైన భూత్పూర్ నేరేడుగం దాదన్ పల్లి అనుగొండ, అంకెన్ పల్లి గ్రామ ప్రజలు తమకు 30 సంవత్సరముల నుండి పునరావాస ని కీ సంబంధించిన విషయంలో చాలా అన్యాయం జరిగిందంటూ మక్తల్ ఎమ్మార్వో మరియు ఇరిగేషన్ శాఖకు మెమొరడం సమర్పించారు. పునరావాసానికి సంబంధించిన అధికారులు మరియు గత ప్రభుత్వం చాలా ఆలస్యం చేశారని గత ప్రభుత్వం త్రి మెన్ కమిటీ ఇచ్చిన నివేదికను ఇచ్చినా గాని మాకు గత ప్రభుత్వం నుండి చాలా ఎలాంటి స్పందన రాలేదు. చాలా అన్యాయం జరిగింది. ప్రస్తుత ఈ ప్రభుత్వమైనా వెంటనే కనుక కార్య చరణను ప్రారంభించక పోతే పునరావాస ప్రజలందరూ కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించి ఆందోళనను చేయవలసి వస్తుందని పునరావాసం గ్రామ ప్రజలు రైతులు కోరారు.

# ప్రజల అభిష్టం మేరకే ప్రజాపాలన

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 2, వనపర్తి బ్యూరో :**





తెలంగాణ రాష్ట్రంలో ప్రజల అభిష్టం మేరకే ప్రజాపాలన కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్ సంచిత గంగువార్ లతో కలిసి టూ కే రన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా రంజక ప్రజా పాలన నందిస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వసంతం పూర్తి చేసుకోనున్న శుభ తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ రెండవ తేదీ నుండి తొమ్మిదోవ వ తేదీ వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువతి, యువకులు,క్రీడాకారులతో ప్రభుత్వ శాఖల అధికారులతో 2కే రన్ చెపట్టామన్నారు.ప్రజా విజయోత్స వాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాల పై ప్రజలలో అవగాహన కల్పించనున్నామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకెళు తుందన్నారు.భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇదే ప్రారంపరా కొనసాగాలని అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం చైర్మెన్ గోవర్ధన్,ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, యువజన క్రీడల శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి,డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ,కౌన్సిలర్ బ్రహం చారి,కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి ఎండి బాబా,పెద్ద మందడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు,క్రీడాకారులు,యువతి యువకులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బి.ఆర్.ఎస్ నాయకులు

**టీ మీడియా ,డిసెంబర్ 2, పెద్దపల్లి బ్యూరో:**

ఎలిగేడు మండలం,శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే విజయరమణా రావు నివాసంలో కాల్వశ్రీరాంపూర్ మండలం, ఉషన్నపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ముస్కు శ్రీనివాస్ (బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు),ఆవుల తిరుపతి,(మాజీ వార్డు సభ్యులు ), బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈద జనసేనా జిల్లా అధ్యక్షుడు కూస సతీష్, మేడి శంకర్, ముస్కె రాజు కుమార్ గార్లకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, విజయాలకు కృషి చేయాలని సూచించిన ఎమ్మెల్యే శ్రీ . చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల అధ్యక్షులు గజానావేనా సదయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు మునీర్,ఈద సత్యనారాయణ రెడ్డి, వేమా రెడ్డి, అశోక్, బద్రి, బాల సమ్మయ్య,రానవేనా రవీందర్, బాల శివ ప్రసాద్, నోముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనతో కొండంత ధైర్యం

**టీ మీడియా, డిసెంబర్ 2, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటి పాముల గ్రామంలో శ్రీ రంగాపూర్ మండల అధ్యక్షులు బి రాములు యాదవ్ చేతుల మీదగా దేవమ్మకు 30,000 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

## చెరుకు రైతులకు అధిక ధరలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**టీ మీడియా, డిసెంబర్ 2, ఆత్మకూర్ :**



కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా నాయకులందరూ వెళ్లి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కు తమ బాధలు విన్నవించారు. కృష్ణవేణి చెరుకు పరిశ్రమ పరిధిలో ఉన్న రైతులకు టన్నుకు వెయ్యి రూపాయలు బోనస్ ఇస్తూ, ఇతర ప్రాంతాల నుండి వస్తున్న వారికి ఇచ్చే రేటు మన జిల్లా రైతులకు కూడా ఇవ్వాలని, రికవరీ పేరుతో కృష్ణవేణి యాజమాన్యం రైతులను మోసం చేస్తుందని, ఇతర ప్రాంతాల నుంచి టన్నుకు 4250 ధరను ఇచ్చి, ఉమ్మడి జిల్లాకు మాత్రం 3366 రూపాయల ధర ఇచ్చి రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నారు. ఇతర పరిశ్రమలు చెరుకు రైతులకు చాలా మేలు చేస్తున్నాయి కానీ ఈ కృష్ణవేణి పరిశ్రమ మాత్రం రైతులకు నష్టాలను మిగిలిస్తుంది. 2014 -15 సంవత్సరములో 16 వేల ఎకరాలు సాగు చేసి4,63,000 టన్నులు పండించగా ఇప్పుడు 5,800 ఎకరాలు పండించి 1,50,000 దిగబడి జరిగింది. నష్టాలు వస్తున్నందుకు రైతులు చెరుకుబండను లేకపోవడంతో దిగుబడి తగ్గింది. ఈ చెరుకు పరిశ్రమలో స్థానికేతన్య ఉద్యోగాలతో లబ్ధి పొందుతున్నారని, ప్రభుత్వం నుండి రైతుకు సబ్సిడీ కింద డ్రిప్పు పరికరాలు అందించాలని, చెరుకు రవాణా సమయంలో ఆర్టిఓ పోలీసు వారి నుండి అవుతున్న ఇబ్బందులను తొలగించాలని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజన్న మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు డబ్బులు విడుదల చేయాలి

**టీ మీడియా, డిసెంబర్ 2, మక్తల్ :**



రెండు సంవత్సరాల నుండి ఆశా వర్కర్ల కు పెండింగ్ సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలని కర్ని పి హెచ్ సి మెడికల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాల నుండి ఆశా వర్కర్లకు లెప్రసీ 2024 పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత సర్వేల డబ్బులు చెల్లించిన తర్వాతనే డిసెంబర్ 2 నుంచి చేపట్టే లెప్రసీ సర్వేలు ప్రారంభించాలని కోరారు. ఆశలకిచ్చే పారిదోషకమే అరవకోరగా ఉండగా ఆ సర్వే ఈ సర్వే అంటూ సర్వేల పేరుతో ఆశలతో వెట్టిచాకిరి చేయించుకోవడం తగదని అన్నారు. కమిషనర్ కార్యాలయంలో అడిగినచో బడ్జెట్ ముందే పంపామని అన్నారు వివిధ డిమాండ్లతో కర్ని పి హెచ్ సి సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు యశోద, పి హెచ్ సి అధ్యక్షురాలు అమీనా బేగం సావిత్రమ్మ,శశిరేఖ,సుజాత,రాధిక,గోవిందమ్మ, కే సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా యాసంగి మొక్కజొన్న సాగు

**టీ మీడియా ,డిసెంబర్ 2, కొణిజర్ల :**



కొణిజర్ల మండలం లో యాసంగి మొక్కజొన్న ముమ్మరంగా సాగు అవుతుంది , మండలం లో పెసర వేసిన రైతులు, మరియు ప్రత్తి వేసిన రైతులు రెండో పంట్టగా మొక్కజొన్న వేస్తున్నారు. ప్రత్తి వేసిన రైతులు ప్రత్తి తీసి వేసి రోటావిడర్ తో భూమిలో కలయ దున్నీ వెంట్టనే మొక్కజొన్న ప్రతి సంవత్సరం వేస్తారు. పోయిన సంవత్సరం 13500 ఎకరాలు మొక్కజొన్న వేశారు. ఈ సారి ఇప్పటికే 10,000 ఎకరాలు వేశారు సుమారు 16000 ఎకరాల వరకు వేసే అవకాశం ఉందని తెలిపారు. కానీ ఈ సంవత్సరం మిరపకు డిమాండ్ తగ్గటం వలన మిరప కూడా తక్కువ వేశారు అని వ్యవసాయ అధికారి బాలాజీ తెలిపారు. మొక్కజొన్న డిసెంబర్ 3 వారం వరకు వేసుకోవచ్చు, జనవరి తరువాత మొక్కజొన్న వేసుకుంటే మార్చి లో ఎండలు ఎక్కువ వచ్చే అవకాశం వుంది అని అన్నారు. ఎండలు ఎక్కువ ఉంటే మొక్కజొన్న కంకి లో గింజలు తక్కువ ఉండి తక్కువ దిగుబడి వస్తది కావునా రైతులు మొక్కజొన్న ఇంకా వేసుకొనే వారు ఉంటే ఈ నెల 3 వారం వరకు వేసుకోవచ్చు, మరియు వేసిన వారు కత్తిరా పురుగు బాగా వస్తుంది దీనిని నివారణకు ముందుగా ఎకరాకు 8 నుండి 10 లింగాకార్షక బుట్టలు పెట్టుకోవాలి, తరువాత వేప సంబంధిత వేప నూనె ఎకరాకు 500 మి.లీ పిచకారి చేయండి, ఇలా చేయటం వలన కత్తిర పురుగు అదుపులో ఉంటుంది సింగరాయపాలం లో మొక్కజొన్న విత్తనాలు పెట్టే విదానం పరిసీలించటం జరిగింది విత్తన మొక్కజొన్న వేసుకొనే రైతులు డిసెంబర్ 2 వారం తరువాత వేసుకోవద్దు, విత్తన మొక్కజొన్న అధిక ఉష్ణోగ్రతలు తట్టుకోలేవు మరియు మొక్కజొన్న కంక్కి లో బెండు ఎక్కువ ఉండి గింజలు తక్కువగా ఉంటాయి కావునా దిగుబడులు బాగా తగ్గుతాయి, డిసెంబర్ 2 వారం తరువాత విత్తన మొక్కజొన్న వేసే వారు సంబంధిత కంపినీ వారి వద్ద తప్పకుండా అగ్రిమెంట్ తీసుకోవాలి, కంపినీ వారు దిగుబడులు వస్తాయి అంటే విత్తన మొక్కజొన్న వేసే రైతులకు తప్పకుండ అగ్రిమెంట్ తీసుకోవాలి , విత్తన మొక్కజొన్న డిసెంబర్ 2 వారం తరువాత వేసుకోవద్దు అని వ్యవసాయ శాఖ నుండి రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

## నేడే అసిపే దీర్ఘకావ్యం ఆవిష్కరణ

**టీ మీడియా, డిసెంబర్ 2, వనపర్తి బ్యూరో :**



వనపట్ల.సుబ్బయ్య రచించిన దీర్ఘకావ్యం అసిపె మంగళవారం హైదారాబాద్ రవీంద్ర భారతి నందు ఆవిష్కరణ జరగనుంది.ఈ సందర్భంగా రచయిత వనపట్ల.సుబ్బయ్య పుస్తకాన్ని నిరంజన్ రెడ్డికి అంద జేశారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సుబ్బయ్య తన సామాజిక వర్గానికి చెందిన కులవృత్తిని ప్రతిబింపజేసే విధంగా కవిత్వం వ్రాయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో

